వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 17 నవంబర్ 2022

తాళ్లపాక భూకుంభకోణం కేసులో విఆర్ఒ అరెస్ట్

ముందస్తు బెయిల్‌తో కోర్టు విడుదల

రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త

రాజంపేట మండలం తాళ్లపాకలో 1076 సర్వేనంబరులో ప్రభుత్వ భూమిని అక్రమార్కులు అమ్ముకొనేందుకు సర్టిఫికెట్ జారీ చేసిన విఆర్ఒ పీరయ్యను మన్నూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విఆర్ఒపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మన్నూరు పోలీసులు విఆర్ఒ పీరయ్యపై ఐపిసి 427, 447, 420, 467, 478, ఆర్/డబ్ల్యు34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు మంగళవారం విఆర్ఒను అదుపులోకి తీసుకొన్నారు. జూనియర్ సివిల్‌జడ్జి సంధ్యారాణి ఎదుట హాజరుపరిచారు. రిమాండ్‌కు ఆదేశించేలోపే న్యాయవాది ఆన్‌లైన్ ద్వారా ముందస్తు బెయిల్ వచ్చిందని న్యాయమూర్తికి వివరించారు. రిమాండ్‌కు పంపవద్దు అని అభ్యర్థించారు. ఈ మేరకు న్యాయమూర్తి విఆర్ఒ పీరయ్యను వదిలివేశారు. డిశంబరు 8కి కేసును వాయిదా వేశారు.

వైసిపి అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్లండి

నారాలోకేష్

రాయచోటి.నవంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు సూచించారు. బుదవారం విజయవాడలో రాయచోటి తెలుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా నారాలోకేష్‌ను కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డికి తేదేపా గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు భరోసా ఇవ్వాలని నేను మా తండ్రి మీకు అండగా ఉంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. వైసిపి చేస్తున్న అరాచకాలను, అక్రమాలను ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం కార్యకర్తలకు శ్రేయోభిలాషులను, ఓటర్లను చైతన్యవంతులను చేసి వచ్చే ఎన్నికలలో తెదేపా భారీ మెజార్టీని సాధించి విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని లోకేష్ సూచించారు.

జగనన్న కాలనీలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు

పేదల సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

-జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు పురోగతి సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

రాయచోటి.నవంబర్ 16 ప్రభాతవార్త

పేదల సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ అన్నారు. బుదవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని కలెక్టరేట్ స్పందన హాల్లో నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమం అమలులో భాగంగా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు జోగిరమేష్ అధ్యక్షతన అన్నమయ్య జిల్లాలో గృహ నిర్మాణం ప్రగతిపై హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, ఉమ్మడి జిల్లాల జడ్పిచైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్ బాష తదితరులు పాల్గొన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 31లక్షల మంది పేదలకు ఇంటి పట్టాలను పంపిణీ చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రూపాయలు 40వేల కోట్ల వ్యయంతో 21 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కొత్త జిల్లా అయిన రాయచోటిలో భవనాలు చాలా బాగునాయన్నారు. జిల్లా కేంద్రం రూపు రేఖలు మారాయన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రతి గడప గడపకు ఎమ్మెల్యేలు వెళుతున్నారని ఇది ఎక్కడా కూడా చూడలేదని అలాంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అలా అందని వారికి వెంటనే అధికారులు చొరవ చూపి అందేలా చూడాలన్నారు. రాయచోటిలో 26వేల ఇళ్లు ఉంటే ఒక్క నారాయణ రెడ్డి గారి పల్లె జగనన్న కాలనీలో 6వేల ఇళ్లు రూపు దిద్దుకున్నాయన్నారు. జాతీయ రహదారినుంచి జగనన్న కాలనీకి అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇళ్లు నిర్మాణం ఒక యజ్ఞంలా జరగుతోందని, జియో ట్యాగింగ్, బిల్ అప్లోడ్ విశయంలో ఇంజనీర్ అసిసె ంట్‌లు అజాగ్రత్త వహించరాదన్నారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి మాత్రమే ఇళ్లకు పేమెంట్ చేశారని అలాంటి వారికి ఇళ్లు మంజూరు కావడం లేదని ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు మాత్రమే బేస్‌మెంట్ బిల్లులు తీసుకున్నామన్నారు. మళ్లీ ఆ తర్వాత బిల్లులు జమ చేయలేదని గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను చెప్పారన్నారు. రాయచోటి అర్బన్ పరిధిలో నవరత్నాలలో పేదలందరికి ఇళ్లు పథకం కింద నారాయణ రెడ్డి గారిపల్లె లేఅవుట్‌లను నిర్మిస్తున్న జగనన్న కాలనీకి నేషనల్ హైవే నుంచి అప్రోచ్ రోడ్లు వేయాలని వారు కోరారు. మ్యాపింగ్ కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి బిల్లులు అందలేదని వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. ఉమ్మడిజిల్లాల జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం నిరాశ్రయులకు 600 మందికి ఇళ్ల నిర్మాణాలకు సంబందించి ఆనాడు ముఖ్యమంత్రి ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఈ మేరకు సహకారం అందించాలని మంత్రిని కోరారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో జగనన్న కాలనీ లేఔట్ లలో అధికారులు భాద్యత తీసుకుని ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం నీటి సదుపాయం కల్పించాలన్నారు. 11వేల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు. అర్హులయిన ప్రతి ఒక్కరికి (మిగతా IIవ పేజీలో)

ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం -ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి.నవంబర్ 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాయచోటి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తోడ్పాటునిస్తుందని రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. బుదవారం రాయచోటి రూరల్ మండలంలోని యండపల్లె ముసల్‌రెడ్డిగారిపలె ్ల, చిన్నరామిరెడ్డిపల్లె, ఎగువకొత్తపల్లె, దిగువ హరిజనవాడపెద్దిరామిరెడ్డిగారిపల్లె, దిగువకొత్తపల్లె, తదితర ప్రాంతాలలో శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బీసి నాయకుడు పల్లపురమేష్‌రెడ్డి, డిఎల్‌డి ఓ.మల్‌రెడ్డి, తహశీల్దార్ రవిశంకర్, వైస్ఎంపిపి సైకం జయపాల్‌రెడ్డి, కసిరెడ్డివెంకటనరసింహారెడ్డి, రామాంజులు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెను కలుపుతూ రహదారులను నిర్మించడమే లక్ష్యం : ఎమ్మెల్యేశ్రీకాంత్‌రెడ్డి

నియోజకవర్గంలో పల్లె పల్లెను కలుపుతూ రహదారులను నిర్మించడమే లక్ష్యమని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుదవారం రాయచోటి రూరల్ యండపల్లె గ్రామంలోని ఆర్‌కెటి రోడ్డు నుంచి ముసలిరెడ్డిగారిపల్లె వరకు సిసి రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 5 రహదారులన నిర్మాణాలకు 6.40 కోట్లు నిధులు మంజూరయ్యాయని పనులు త్వరలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బలిజపల్లె సిసి రోడ్డుకు 66 లక్షలు, రామాపురం మండలంలోని హసనాపురం గ్రామం వడ్డెపల్లెలో బీటి రోడ్డుకు 1.45 కోట్లు, సంబేపల్లె మండలంలోని మూలపల్లెలో బీటి రోడ్డుకు 70 లక్షలు నడిమిరాజుగారిపల్లె హరిజనవాడకు 1.90 కోట్లు నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బీసి నాయకుడు పల్లపు రమేష్, వైస్ ఎంపిపి జయపాల్ రెడ్డి, బయన్న, బీఈఈ గోపాల్ రెడ్డి, ఏఈఈ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, నవంబరు 16 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం చిట్వేలి మండలంలో పోల్లోపల్లె గ్రామ సచివాలయ పరిధిలో మాలేమార్పురం గ్రామ సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంపిటిసి కృష్ణయ్యల ఆధ్వర్యంలో ఈడిగపల్లె గ్రామంలో ఆయన పర్యటించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి అభిప్రాయాన్ని, సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో సమస్యలను చర్చించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇంటి వద్దకే ఒకటో తారీఖున పింఛను అందడంపై అవ్వాతాతలు ఆనందం వ్యక్తపరిచారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల పిల్లలతో విద్యా విధానంపై, మధ్యాహ్న భోజనం పథకంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్‌మెంబర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఎంపిపి చంద్ర, వైసిపి జిల్లా జనరల్ సెక్రటరి దేవరాజ్, చొక్కా రమణారెడ్డి, మోచర్ల నరసింహా, తహశిల్దారు మురలీకృష్ణ, ఎంపిడిఓ మోహన్, ఉపసర్పంచ్ హరి, స్థానిక నాయకులు వెలగచర్ల రమణారెడ్డి, నరసింహులు, కోటేశ్వరరావు, ఎల్లయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మండల పడిపూజ మహోత్సవం - తరలివచ్చిన అయ్యప్ప భక్తులు

పడిపూజకు అలంకరించిన గణపతి, అయ్యప్ప, సుబ్రమణ్యంస్వామి దేవతామూర్తులురాజంపేట అయ్యప్ప ఆలయంలో పవిత్ర పడిపూజ దృశ్యం

రాజంపేట అర్బన్, నవంబరు 16 ప్రభాతవార్త

అయ్యప్పస్వామి మహాపడిపూజ రాజంపేటలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శబరిమలలో అయ్యప్ప మండల పూజ ప్రారంభమైన నేపథ్యంలో రాజంపేట అయ్యప్ప ఆలయంలో పవిత్ర పడిపూజ మహోత్సవాన్ని ఆలయ కమిటి ఘనంగా నిర్వహించింది. జాతీయ రహదారిలోని అయ్యప్ప ఆలయంలో పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. గణపతి పూజతో పడిపూజ ప్రారంభించారు. పవిత్ర 18 పదునెట్టాంబడికి పురోహితుడు కృష్ణ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శక్తి పూజలతో ఆవాహం చేశారు. 19 కలిశాలలో పదునెట్టాంబడికి వేదమంత్రోచ్చరణ చేశారు. అనంతరం స్వామికి ప్రసాద వితరణ పదునెట్టాంబడికి చేశారు. అనంతరం ప్రతి మెట్టుకు వేదవచనాలతో శబరిమల సాంప్రదాయంతో చేశారు. అనంతరం పవిత్ర పదునెట్టాంబడికి వందలాది మంది అయ్యప్ప భక్తుల శరణుగోష మధ్య ప్రతి మెట్టుకు కర్పూర హారతులు ఇస్తూ స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామికి వీరాజనాలు పలికారు. అయ్యప్ప శరణుగోషతో జాతీయ రహదారి మారుమ్రోగిపోయింది. అనంతరం అయ్యప్ప భక్తులకు మండల పడిపూజ మహోత్సవ దాత కావుటూరి మణి ఆధ్వర్యంలో బిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పాల ప్రకాష్, గురుస్వాములు సత్యనారాయణ, నాగరాజులతో పాటు ఆలయ కమిటి సభ్యులు దాము ఆచారి, వెంకటేశ్వరాండ్డి, రమేష్, ఆదినారాయణ, వెంకటరెడ్డి, సుధా, గురుస్వాములు సుబ్బరాయుడుస్వామి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోపై కత్తితో దాడి

- ఆన్‌లైన్ చేయలేదని కార్యాలయం వద్ద దాడి

గాయపడిన వీఆర్వో కృష్ణమోహన్, వీఆర్వోపై దాడి చేసిన పెద్దమస్తాన్, దాడికి ఉపయోగించిన కత్తి

పులివెందుల, నవంబరు 16, ప్రభాతవార్త :

విధులు నిర్వర్తిస్తున్న వీఆర్వో కృష్ణమోహన్‌పై కత్తితో దాడి చేసిన సంఘటన పులివెందులలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పులివెందులలోని నగరిగుట్టలో నివసిస్తున్న రాగిపాటి పెద్దమస్తాన్ అనే వ్యక్తి తన భూమిని ఆన్‌లైన్ చేయలేదని తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోగా పని చేస్తున్న కృష్ణమోహన్‌పై కత్తితో దాడి చేశారు. తనకు చెందిన సర్వే నంబరు 507/6లో 1.60ఎకరాలు భూమి పెద్దమస్తాన్‌కు ఉంది. ఈ భూమికి సంబంధించి ఆన్‌లైన్ చేయాలని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. 2008 నుండి నమోదు కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, న్యాయం జరగలేదంటూ మరోసారి ఈనెల 14న స్పందనలో ఫిర్యాదు చేయగా తహసీల్దారు కార్యాలయానికి పిలిపించుకుని 1.60ఎకరాల భూమి గతంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 91.58ఎకరాలలో ఉందని, దీనిపై కోర్టులో ఐదు కేసులు నడుస్తున్నాయని, కోర్టు కేసు తెగేంత వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సాధ్యం కాదని చెప్పడంతో పాటు అందుకు సంబంధించి పత్రాన్ని కూడా ఇవ్వడం జరిగింది. అయితే పెద్దమస్తాన్ ఈరోజు ఉదయం 10.00గంటల ప్రాంతంలో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి ఈ పేపరు నేను ఏం చేసుకోవాలి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందేనంటూ వీఆర్వో కృష్ణమోహన్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ భూమికి సంబంధించి కేసు కోర్టులో నడుస్తోందని, ఈ విషయమై తామేమీ చేయలేమని వివరణ ఇచ్చాడు. అయితే పెద్దమస్తాన్ కోపోద్రేకుడై తన వెంట తీసుకువచ్చిన కత్తితో కృష్ణమోహన్‌పై దాడి చేశారు. ఈ దాడిలో కృష్ణమోహన్‌కు వీపుపైభాగంలో కత్తిపోటు దిగింది. చుట్టుపక్కల వారు రక్తగాయాలైన వీఆర్వోను ఆసుపత్రికి తరలించి పెద్దమస్తాన్‌ను పోలీసులకు అప్పగించారు. వీఆర్వో కృష్ణమోహన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద్దమస్తాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ రాజు తెలిపారు.

ఓదివీడు హరిజనవాడను సందర్శించిన జిల్లా కలెక్టర్

వీరబల్లి.నవంబర్ 16 ప్రభాతవార్త

వీరబల్లి మండలం ఓదివీడు హరిజనవాడను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ బుదవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మా గ్రామంలో 40 కుటుంబాలు ఉన్నాయని వర్షం వస్తే గ్రామం అంతా మునిగిపోతుందని కలెక్టర్‌కు తెలిపారు. మేమందరం కూలి పని చేసుకుని జీవిస్తున్నామని మాకు ఇంటి స్థలం మంజూరు చేయాలని తెలిపారు. గ్రామానికి అంగన్‌వాడీ పాఠశాల, రోడ్డు కూడాలేవని తెలిపారు. దీంతో కలెక్టర్ స్పందించి ఓదివీడు హరిజనవాడ గ్రామస్థుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ వీరబల్లి మండలం పరిధిలోని కుమ్మరపల్లె నందు ఇళ్ల నిర్మాణాలకు సంబందించి సర్వే నంబర్ 704లో 6 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తులశమ్మ, ఈవోపి ఆర్‌డిఎ రమేష్‌బాబు, ఓదివీడు గ్రామ సర్పంచ్ శంకరమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కుంభకోణాన్ని ఛేదించిన త్రిసభ్య కమిటీ

తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:

రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన తంబళ్లపల్లెలో రూ.4.60 కోట్ల రేషన్ బియ్యం భారీ కుంభకోణాన్ని ఎట్టకేలకు ఆర్డీవో ఆధ్వర్యంలోని త్రిసభ్య కమిటీ చేధించి విచారణ అనంతరం దోషులుగా డీటీ హరిప్రసాద్, డ్యూటీ ఆపరేటర్ సదాశివలను నిర్ధారించారు. ఈ విషయమై పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీనివాసులు తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌లో ఇరువురిపై ఫిర్యాదు చేశారు. తంబళ్ల పల్లె, పెద్దమండెం మండలాలకు ఇక్కడి నుంచే రేషన్ బియ్యం సరఫరా జరిగేది. ఈ కోవలో డీటీ హరిప్రసాద్, డ్యూటీ ఆపరేటర్ సదాశివ బియ్యం తరలింపులో రెండేళ్లుగా ఆర్వోలు లేకుండా కుంటిసాకులు చెప్పి ఉచిత బియ్యం కుంభ కోణానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై పూర్తి విచారణ చేసి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు ఆర్డీవోతో సహా త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. అప్పట్లో ఆర్డీవో మురళి, డీఎస్ఓ రఘురాం, డీఎం శ్రీనివాసులు తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయంలో డ్యూటీ ఆపరేటర్, హమాలీలు, స్టోర్ డీలర్లతో పూర్తి స్థాయిలో విచారణ జరిపారు. బియ్యం రవాణా లో స్టేజ్-1, 2, 3 వరకు ఎక్కడ అవకతవకలు జరిగాయని త్రిసభ్య కమిటీ సభ్యులు విచారణ ముమ్మరం చేశారు. కుంభకోణంపై జరిగిన పూర్తి విచారణ అనంతరం డీటీ, డ్యూటీ ఆపరేటర్లపై పోలీసులకు (మిగతా IIవ పేజీలో)

అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన బ్రహ్మంగారి మఠం

వార్త IVవ పేజీలో

లోను యాప్ మోసగాళ్లకు సహకరిస్తున్న

అంతర్‌రాష్ట్ర కమీషన్ ఏజెంట్ అరెస్ట్

- ఏడు బ్యాంక్‌ల అకౌంట్లలో రూ.2.5 కోట్లు సీజ్ - జలాల్ ఖాన్ 14 రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి

- లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, నవంబరు 16, ప్రభాతవార్త:

లోన్ యాప్‌ల ద్వారా మోసాలకు పాల్పడుతున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర కమీషన్ ఏజెంట్ జలాల్‌ఖాన్‌ను బద్వేలు పోలీసులు బుధ వారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు విలువైన సమాచారం, అతనికి సంబంధించి 7 బ్యాంక్ ఖాతాలలో రూ. 2.5 కోట్లు నగదు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు కార్యాలయ ఆవరణలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ ఈ వివరాలు వెల్లడించారు. బద్వేలు టౌన్‌కు చెందిన అల్లూరి మోహన్ అనే వ్యక్తి ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ ఈ ఏడాది జనవరిలో లోను తీసుకోకపోయినా లోన్ యాప్ సంస్థల నుంచి తనకు పదే పదే ఫోన్ కాల్ రావడంతో పాటు బెదిరింపు కాల్స్ వస్తుండడంతో అతను బద్వేలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అక్టోబరు 14న బద్వేలు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. తన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్ పర్యవేక్షణలో బద్వేలు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, కడప సైబర్ క్రైం సీఐ శ్రీధర్ నాయుడుల ఆధ్వర్యంలో 2 టీంలుగా ఏర్పడి ఈ కేసులో విచారణ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాబడిన సమాచారం మేరకు అంతర్ రాష్ట్ర కమీషన్ ఏజెంట్ జలాల్‌ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి అసలు సూత్రదారుల వివరాలు లోతుగా దర్యాప్తు చేసి సేకరిస్తున్నామని, త్వరలో వారిని కూడా పట్టుకుంటామన్నారు. జలాల్‌ఖాన్ 14 రాష్ట్రాల్లో సైబర్ క్రైం నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. పలు రకాల సిమ్‌లు మారుస్తూ లోన్ యాప్‌ల ద్వారా రుణం తీసుకున్న వారితో పాటు తీసుకోని వారిని కూడా బెదిరింపులకు గురిచేస్తూ ఈ అక్రమ దందాలు, మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. మరో ముగ్గురు లోన్ యాప్‌ల నిర్వాహకుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ లోన్ యాప్‌లు, సైబర్ క్రైం నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అంతర్‌రాష్ట్ర ఏజెంట్‌ను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఏఎస్పీ, వారి టీం మైదుకూరు, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీలు, బద్వేలు అర్బన్ సీఐ, ఎస్సై, సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులు కూడా అందజేస్తామని ఎస్పీ తెలిపారు.

అనుభవంలేని వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

గాలిలో కలిసిపోతున్న పసిహృదయాలు - లబోదిబో మంటున్న పేదలు

మతిచెందిన శిశువు (ఫైల్‌పోటో) విచారిస్తున్న పోలీసులు

పీలేరు, నవంబరు16 ప్రభాతవార్త :

అసలే కొంతమంది పిల్లలు లేకపోవడం, అద్దె గర్భంతో పిల్లలు కనడానికి మరి కొంతమంది పిల్లల కోసం తీర్థయాత్రలు చేస్తున్నా మరికొంతమంది ప్రపంచంలో దుర్భరజీవితాన్ని గడుపుతూ కూడా పిల్లల కోసం త్యాగాలు చేస్తుండటం అందరికి తెలిసిందే ఆరుకాలం కాయకష్టం చేసుకుని బ్రతుకుజీవుడా అని దుర్భర జీవితం గుడుపుతున్నా పేదవారికి గర్భం ధరించాలి గంపెడు ఆశలతో పిల్లలను కనడానికి సంతోష పడుతున్నారు. అయితే అన్నీ కలిసివచ్చినా గర్భం ధరించినప్పటి నుంచి కార్పోరేట్ వైద్యశాలలో రూ.లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోలేక ప్రకతి వైద్యంతో పాటు అరాకొర వసతులు ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని సంతప్తి వ్యక్తం చేస్తున్నారు. తీరా కాన్పు సమయంలో అర్ధ రాత్రి పురిటినొప్పులు వచ్చాక పెద్ద ఆసుపత్రులకు వెల్లడానికి స్థోమత లేకపోవడంతో అర్ధ రాత్రి సమయంఒల దగ్గరలో ఉన్న ప్రయివేటు క్లినిక్‌లకు కాన్పుకోసం తప్పనిసిరిగా వెళ్లాల్సి ఉంది. తీరా వెళ్లాక అక్కడ రాత్రి సమయాలలో వైద్యులు అందుబాటులో లేకపోవడం, అనుభవం లేని వైద్య సిబ్బంది డ్యూటీలో ఉండటం వలన చేతరాని వైద్యంతో కాన్పులు చేసిన తల్లి గర్భంలోనే పసిపిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోతున సంఘటనలు కోకొల్లలుగా మాకు ప్రతిరోజు పత్రికలలో వస్తుండటం చూస్తూనే ఉన్నాం. ఇలా లేకలేక కలుగుతున్న పిల్లల ప్రాణాలు వైద్య సిబ ంది నిర్లక్ష్యంతో గాలిలో కలిసి పోతున్నాయని కూడు, గుడ్డ లేని పేదవర్గాలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

పల్లెల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రయివేటు క్లినిక్‌లుః నియోజకవర్గ పరిధిలో మారు మూల ప్రాంతాలు ఎక్కువగా ఉండటం నిరుపేదలు ఎక్కువ శాతం కూలి పనులు మీద ఆధారపడి జీవనం సాగిస్తుండటంతో వారిని ఆసరాగా తీసుకుని కొంతమంది ప్రయివేటు క్లినిక్‌లను పల్లెల్లో పుట్టగొడుగుల్లాగా ఏర్పాటుచేసుకుని దర్శనమిస్తున్నాయి. ఎటువంటి అనుభవం లేని ఆర్ఎంపీలుగా బోర్డులు తగిలించుకుని వై

గడప గడపతోనే ప్రజల సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే

మదనపల్లి నవంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడప కార్యక్రమంతో ప్రజా సమ స్య ల అప్పటికప్పుడు పరిష్కారం అవుతున్నా యని ఎమ్మెల్యే నవాజ్ భాషా తెలి పారు. బుధవారం 22వ వార్డులోని పాఠానగర్ లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నవరత్న పథకాల బుక్లెట్లో గడపగడపకు తీసుకెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. వార్డు లోని ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కా రానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్న పథకాలు ఇంటింటా అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు అర్హులుగా ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకుంటే గడు లోపల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోజ్ రెడ్డి, కౌన్సిలర్లు కాజా, మేస్త్రి శ్రీనివాసులు, ఎస్వి రమణ, ఆర్ వి శివారెడ్డి,రామిశెట్టి శివయ్య,రాజేష్ డిష్ రామకృష్ణారెడ్డి,నాయకులు సలీం, రఫీ,ఎస్సే కరీముల్లా సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

ఎస్‌బీఐ లీడ్‌బ్యాంక్ మేనేజరు వెంకటేశ్వరరెడ్డి

పీలేరు, నవంబరు 16ప్రభాతవార్తః

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బీఐ లీడ్ బ్యాంక్ మేనేజరు వెంకటేశ్వరరెడ్డి అన్నా రు. బుధవారం స్తానిక వెలుగు కార్యా లయంలో నియోజకవర్గంలోని పీలేరు, కేవి. పల్లె, కలకడ, గుర్రంకొండ, వాల్మీకి పురం, కలికిరి మండలాల ఏపీఎంలు, సీసీలు బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వ్యక్తి గత సమాచారం గోప్యంగా ఉంచా లన్నారు. బ్యాంకు లావాదేవీలను అపరిచితులతో సంభాషించ కూడదు, బ్యాంకు సేవలను బ్యాంకులోనే పొందాలన్నారు. సైబర్ నేరాలపై ఏపీఎం, సీసీలు స్వయం సహాయక సంఘాల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించా లన్నా రు. డీఆర్‌డీఏ పీడీసత్యనారాయణ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ శ్రీనిధి, ఉన్న టార్గెట్లను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సత్య నారాయణ, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ చేయూత డీపీఎం వెంకటరమణ, ఏరియా కోఆర్డినేటర్ రూతు, లక్ష్మణరెడ్డి, మంజుల, రమేష్ పాల్గొన్నారు.

బెంబేలెత్తిస్తున్న గ్రామసింహాలు

పీలేరు, నవంబరు 16 ప్రభాతవార్తః

గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా గ్రామ సింహాలు వాహనదారు లపై వీర విహారం చేస్తున్నాయి. ఉదయం నుంచి అసలే రద్దీతో ప్రయాణీకులు వాహ నదారులు విద్యార్థులు ఉద్యోగస్తులు తమ తమ పనులపై విధి నిర్వహణకు వెలుతున్న సమయంలో గ్రామ సింహా లు గుంపులు గుంపులుగా తిరుగుతుండటం, వాహనదారులపై విరుచుకపడి స్వైర విహారం చేసి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. పీలేరు ఆర్టీసీ బస్టా ండు, సాయి రామ్‌వీధి, నాగిరెడ్డి కాలనీ, పట్టణంలోని హోటళ్ల ముందు ఎక్కువగా గ్రామ సింహాలు దర్శనమిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలో కూడా గుంపులుగుంపు లుగా ఏర్పడి అనేక వాహనాలకు అడ్డుపడి వారిని ప్రమాదాలకు గురి చేస్తున్నా యని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్య దోరణి వదిలి, కుక్కలు, పందుల నుంచి వాహనదారులను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

క్షయ వ్యాధిని మొదటిలో గుర్తించాలి : డిఎంహెచ్‌ఓ

వాల్మీకిపురం,నవంబర్16:ప్రభాతవార్త

క్షయ వ్యాదగ్రస్తులకు మొదటిలో గుర్తించాలని అన్నమయ్య జిల్లా డిఎం హెచ్‌ఓ డాక్టర్ కొండయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో దాత్రి పౌడేషన్ ఆధ్వర్యంలో 50మంది వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు కుటుం బ సభ్యులతో, పిల్లలతో ఈ లక్షణాలు ఇతరులకు సోకకుండా చూసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం క్రమంగా తీసుకొంటూ, సరైన వైద్యాన్ని పొందితే వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. దాత్రి పౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి, వాల్మీకిపురం పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరీ, కలికిరి మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎన్.సరిత సంయుక్తంగా పౌష్టికాహారం పంపిణీ చేశారు. కిట్ల తో పాటు 500రూపాయల సరిపడు 30 కోడిగుడ్లు,రెండు కేజీల బెల్లం, రెండు కిలోల రాగి పిండి, రెండు కేజీల గోధుమ పిండి అందజేశారు. కార్యక్రమంలో అడిషినల్ డిఎంహెచ్‌ఓ శైలజ, జిల్లా టిబి యూనిట్ అధికారి డాక్టర్ రమేష్ బాబు, ఉమా అమరేశ్వరి, సరిత ధాత్రి టిం సభ్యులు,సర్వేయర్ నారాయణ రెడ్డి,మురళి,అసుపత్రి సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయం ద్వారా నిరక్షరాస్యతను నిర్మూలించవచ్చు

వాల్మీకిపురం,నవంబర్ 16:ప్రభాతవార్త

గ్రంథాలయం ద్వారా నిరక్షర్యాతను నిర్మూలించ వచ్చని డాక్టర్ ఎస్.ఆర్. రంగ నాధన్ అన్నారు. బుదవారం స్థానిక జడ్‌పి బాలికల పాఠశాలలో 55వ గ్రంథా లయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అక్షరాశ్యతతో ప్రపంచాన్ని చుట్టి రావచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయం ఇన్‌చార్జ్ అధికారి రమాపతి, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, ప్రదానోపా ధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో చిత్రలేఖన పోటీలు

తంబళ్లపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధ వారం 55వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠ శాలలో గ్రంథాలయ అధికారి జిలానీబాషా ఆదర్శ పాఠవాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ చిత్ర లేఖన పోటీలు నేటి సమాజ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ అభివృద్ధి పథకాల నిర్వహణపై జరిగాయి. అనంతరం చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, విజ్ఞా నం, వికాసం, క్రమశిక్షణ అలవరుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఆపన్న హస్తం వన్‌స్టాప్ సెంటర్(సఖ)

కడప లీగల్, నవంబరు 16, ప్రభాతవార్త:

ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ఎంతో ఉపయోగమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె సఖి సెంటర్‌లోని మహిళలతో మాట్లాడారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు, వరకట్నమరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చన్నారు. మహిళలు, 181 ఉమెన్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీస్ హెల్ప్‌లైన్ మొదలకు టోల్ ఫ్రీ నెంబర్‌లపై అవగాహన కలిగి ఉండాలి.

విద్యార్థులను ప్రోత్సహించాలి : డిఈవో

కడప కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:

చెట్లు, పూలు బొమ్మలతో పాటుగా దేవుడు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వంటి బొమ్మలను గీసి ప్రతిభను మెరుగు పరుచుకోవాలని విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి సి.దేవరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్‌లు కోరారు. గ్రంథాలయాల వారో త్సవాలలో భాగంగా బుధవారం కడప జయనగర్ కాలనీలోని బాలికల ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు కడప నగరం లోని వివిధ పాఠశాలల నుంచి 190 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు కళలు విద్యార్థులలోని సృజ నాత్మ కతను, ఏకాగ్రతను పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధి కారులు పవన్, బాబ్జీ, సురేష్, జేమ్స్, సుబ్రమణ్యం, గ్రంథాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు మంజుల వాణి, కీర్తి కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ స్టేడియంను ప్రైవేటు పరం చేయొద్దు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:

కడప నగరంలోని మున్సిపల్ స్టేడియంను ప్రైవేటుకు అప్పజెప్పడాన్ని ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగా సురేష్, జిల్లా అధ్యక్షులు దస్తగిరి డిమాం డ్ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని మున్సిపల్ స్టేడియం క్రీడాకారులకు, వ్యాయామానికి ఉపయోగకరంగా ఉందని అన్నారు. ప్రైవేటు వారు నిర్ణయించే ఫీజులు చెల్లించ లేక విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు ఆటలకు స్వస్తి చెప్పే ప్రమాదం ఉందని తెలిపారు. క్రీడా ప్రాంగణాలను వ్యాపార దృష్టితో చూడడం సరైంది కాదన్నారు. స్టేడియాన్ని ప్రైవేటు వారికి అప్పజెప్పే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని వవారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్ దేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, నగర కార్యదర్శి చైతన్య, నాగార్జున, జాన్సన్, వెంకట్ పాల్గొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:

కమలాపురం మండల కేంద్రంలో ఉన్న వెంకటేశ్వర ఎయిడెడ్ ఉన్నత పాఠ శాలలో చదువుతున్న విద్యార్థి తీవ్ర గాయాలకు గురవడానికి కారణమైన ప్రిన్సి పల్‌ను సస్పెండ్ చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థిని పైన సాంబార్ పడి కాళ్లు కాలిపోవడం జరిగిం దన్నారు. ఈ సంఘటన జరగడానికి కారణణైన ప్రధానోపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని వంట ఏజెన్సీ అతనిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ విషయం తెలిసినా కూడా పట్టించుకోని ఎంఈవోను విధుల నుంచి వెంటనే తొలగించే విధంగా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు నిస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ నాయకులు తరుణ్, ప్రవీణ్, జైసింహా పాల్గొన్నారు.

భూపేష్‌రెడ్డికి సన్మానం

జమ్మలమడుగు, నవంబరు 16, ప్రభాతవార్త:

మైలవరం మండలం బోగాలకట్ట, బొగ్గులపల్లె గ్రామాల్లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని జమ్మలమడుగు నియోజక వర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన్ను గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు ఆ స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిగా తుంగలో తొక్కి గొప్పలు చెప్పుకుంటు న్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి సీఎంగా చంద్రబాబునాయుడును గెలి పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం పాపిరెడ్డి, రాయల్ కిరణ్, హనుమంతు నాయక్, బాలచంద్రానాయక్, దేవగుడి యూత్ రాజజారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మల్లికార్జున, ప్రతాప్‌రెడ్డి, గంగిరెడ్డి, గురివిరెడ్డి, మునిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవి, కళ్యాణ్ నాయక్, భాస్కర్‌రెడ్డి, రాముడు, నాక్, రమణయ్య, చిన్నశెట్టి, శివశంకర్ నాయక్, మునిరత్నం, సుబ్బరాయుడు, ఎర్రన్న, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

– మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి

జమ్మలమడుగు, నవంబరు 16, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్.జగన మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో నిర్ల క్ష్యం వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని మండల అధ్య క్షు రాలు చేరెడ్డి సావిత్రి హెచ్చరిం చారు. బుధవారం ఉదయం మండల కేంద్రమైన మైలవరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసు కోవాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రా రెడ్డిని ఆదేశించారు. పలువురు సర్పంచ్ లు గ్రామాల్లోని సమస్యలను ఎంపీపీ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మండల తహసీ ల్దారు తిరుపతయ్య, అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కరీముల్లా షేక్, అధికారులు రామాంజనేయులు, గౌతంరెడ్డి, శ్రీహరి, సుధీర్, లక్ష్మీనారా యణరెడ్డి, ప్రజా ప్రతినిధులు బాషా, రాము, చంద్రశేఖర్‌రెడ్డి, నాయ కులు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా కార్పొరేటర్ జమాలీబాషా

కడప ఏడురోడ్లు, నవంబరు 16, ప్రభాతవార్త:

స్థానిక 39వ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయడమే ధ్యేయమని కార్పొరేటర్ కమాల్‌బాషా అన్నారు. బుధ వారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమ డివిజన్‌లో గతంలో నీటి ఎద్దడి ఉండే దన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ దృష్టికి తీసుకెళ్లగా మంచినీటి పైపులైను కొత్తగా మంజూరు చేశారన్నారు. పనులు కూడా పూర్తి చేశామన్నారు. కేసీ కెనాల్ కట్టపై లోతట్టు రోడ్డు పనులు చేపట్టామన్నారు. గతం లో ఆకర్శిత సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తన డివిజన్‌లోని రెండు సచివా లయాల పరిధిలో 490 పెన్షన్లు వితం తు, వికలాంగులకు, వృద్ధులకు ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ సీఎం, మేయర్‌ల సహకారంతో మాసీమ బాబు అండతో డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు.

పిచ్చలవాండ్లపల్లె విఆర్‌ఓ సస్పెండ్

కురబలకోట, నవంబర్ 16 ప్రభాతవార్త :

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పిచ్చలవాండ్లపల్లె విఆర్‌ఓ జయరామిరెడ్డిని సస్పెండ్ చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషా ఉత్తర్వులు జారీ చేశారు. విఆర్‌ఓ జయరామిరెడ్డి రైతుల పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి (ముటేషన్)ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్నారు. నిర్దేశిత గడువులోగా విఆర్‌ఓ వెరిఫికేషన్ చేయకుండా తహశీల్దార్ లాగిన్‌కు పంపకుండా నిర్లక్ష్యం వహించారు. రైతుల విషయంలో అలక్ష్యం వహించడంతో కలెక్టర్ సీరియస్‌గా తీసుకొన్నారు. విఆర్‌ఓను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామానికి అంగళ్ళు గ్రామ ఇన్‌చార్జ్ విఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారు.

సూక్ష్మ నీటిపారుదల సేద్యం పథకంపై సమావేశం

జమ్మలమడుగు, నవంబరు 16, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల పరిషత్ సభా భవనంలో సూక్ష్మనీటిపారుదల సేద్యం పథకం జిల్లా అధికారి మూలి రవీంద్ర నాథ్‌రెడ్డి స్థానిక మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పథక సంచాలకులు మూలి రవీంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు డ్రిప్ మరియు స్ప్రింకర్లను సద్వి నియోగం చేసు కొనేలా క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలని సిబ్బందిని కోరారు. చిన్న, సన్నకారు రైతులకు ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ అన్ని రకాల వర్షాలకు ఐదు ఎకరాల్లోపు 90 శాతం రాయితీ గరిష్టంగా రూ.2.18 లక్షల చొప్పున ప్రభుత్వం రాయితీ అంది స్తుందని తెలిపారు. ప్రభు త్వం అందించే పలు రకాల రాయితీలు రైతులు సద్వి నియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఎంఐ ఏఓ ఏసునాథ్‌రెడ్డి, అలాగే ఫీల్డ్ కోఆర్డినేటర్లు ముద్దనూరు డివిజన్ పరిధిలోని ముద్దనూరు కొండాపురం, సింహాద్రిపురం, తొండూరు మండలాల నుంచి రైతు భరోసా క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయంగా మారాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జింకా సుబ్రమణ్యం

ప్రొద్దుటూరు, నవంబరు 16, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణం స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాల యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధ వారం పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం చైతన్య సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు కరుమూరు వెంకట రమణయ్య విశ్రాంత తెలుగు పండితులు వి.యం భాస్కరరాజు ముఖ్య అతిథులుగా హాజరై గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణ య్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జింకాసు బ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి ఇల్లు ఓ గ్రందాలయంగా మారాల న్నారు. కరుమూరు వెంకటరమణయ్య మాట్లాడుతూ గాడిచర్ల హరి సర్వో త్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్యలు గ్రంథాలయ ఉద్యమంలో పా ల్గొని గ్రంథాలయ స్థాపనకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల య రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ రవిబాబు, ఉపాధ్యాయుడు భాస్కర్ శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీభాగ్ ఒప్పందానికి నేటితో 85 సంవత్సరాలు పూర్తి : డిప్యూటీ సీఎం

కడప ఏడురోడ్లు, నవంబరు 16, ప్రభాతవార్త:

రాయలసీమ హక్కుల పత్రం శ్రీభాగ్ నేటికి 85 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీభాగ్ ఒప్పందం ఛైర్మన్ ఆఫ్ కమిటీ కోటిరెడ్డి గారి విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కడప నగర మేయర్ సురేష్‌బాబు నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సీపీ నాయకులు అహ్మద్‌బాషా, పులి సునీల్ కుమార్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, సుభాన్‌బాషా, తోటా కృష్ణ, దేవిరెడ్డి ఆదిత్య, నిత్యానందరెడ్డి, కాల్‌ట్యాక్స్ హఫీ జుల్లా, సొహైల్ అహ్మద్, బంగారు నాగయ్య, బండి ప్రసాద్, షఫీ, అలీ అక్బర్, జఫ్రుల్లా, కరీముల్లా, కొండయ్య, ఎల్లారెడ్డి, సింధు, సూర్యనారాయణ, సమరారెడ్డి, లక్ష్మీనారాయణ, బాదుల్లా, మియా రహీం, గోపాలకృష్ణ, అంజి, జయచంద్రారెడ్డి, మధునాయక్ పాల్గొన్నారు.

వికేంద్రీకరణకే మా మద్దతు

దువ్వూరు, నవంబరు 16, ప్రభాతవార్త:

1937 నవంబరు 16వ తేదీన ఆనాటి పెద్ద మనుషుల సమక్షంలో జరి గిందని ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని అందులో భాగంగానే వికేంద్రీకరణకే వైకాపా ప్రభుత్వం మద్దతు పలుకుతోం దని స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం దువ్వూరులో శ్రీభాగ్ ఒడంబడికను ప్రజలకు గుర్తు చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఒకే చోట రాజధాని ఉంటే అక్కడే అభివృద్ధి చెందుతుందని మిగతా ప్రాంతాలకు నిధులు రాక వెనకబాటుతనం ఉంటుందన్నారు. అందుకే 3 రాజధానుల కోసం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

గంథాలయాల ద్వారా విజ్ఞానం

దువ్వూరు, నవంబరు 16, ప్రభాతవార్త:

గ్రంథాలయాలు ప్రజలకు, పాఠక లకు విజ్ఞానాన్ని అందిస్తాయని గ్రంథా లయాధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 55వ జాతీయ గ్రంథాల వారో త్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్య మ నాయకులు రంగనాథన్, హరి సర్వో త్తమరావ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు గ్రంథాలయ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. గ్రంథా లయాలలో పుస్తక పఠనం చేయడం వలన విజ్ఞానం పొందవచ్చని, పాఠకులకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథా లయ వారోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

మదనపల్లెక్రైం, నవంబర్ 16 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలోని చంద్రా కాలనీలో వ్యభిచార గృహంపై దాడి చేసి ఇద్దరు విటులు, నిర్వాహకు రాలు, మూడు మొబైల్ ఫోన్స్, రూ.3వేలు స్వాధీనం చేసుకొన్నట్లు రెండవ పట్టణ సిఐ మురళీ క్రిష్ణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. అన్నమయ్యజిల్లా ఎస్‌పి, ఇన్‌చార్జ్ డిఎస్‌పి రవికుమార్‌ల ఆదేశాల మేరకు సిఐ పర్యవేక్షణలో అసాంఘీక కార్యకలాపాలపై నిఘా పెంచి సమాచారం మేరకు చంద్రకాలనీలోని గురుకుల పాఠశాల సమీపాన నాగులరాళ్ళ వద్ద బుక్కే మకేంద్రనాయక్ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో వ్యభిచారం గృహంపై దాడులు చేసి అమ్మాజాన్ అలియాస్ షబానా(45) ఓ ఇంటిని అద్దెకు తీసుకొని వివిధరకాల అమ్మాయిల పోటోలను వాట్సప్‌లతో విటులను ఆకర్షించే పోస్లద్వారా డబ్బులు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తుండగా ఇంటిపై దాడులు చేసి ఇద్దరు విటులైన సాధిక్‌కర్మ, గణేష్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముగ్గురు బాధిత మహిళలను కూడా అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇంటిని అద్దెకు అడిగినపుడు వారి వివరాలు, అడ్రస్ పూర్తిగా తెలుసుకోని తమకు రహస్యంగా సమాచారం అందివ్వాలని తెలిపారు. ఈ దాడుల్లో రెండవ పట్టణ ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచు దుప్పట్లో మదనపల్లి

మదనపల్లి నవంబర్ 16, ప్రభాతవార్త

ఆంధ్ర ఊటీగా పేరుపొందిన మదనపల్లి బుధవారం మంచి దుప్పట్లో కమ్ముకుంది. తెల్లవారుజామున నుండి ఉదయం 10 గంటల వరకు మంచు పొర ల్లోనే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వాహనదారులు, వాకర్సు స్పెక్టర్ల ధరించి వెళ్లారు. రోడ్డు సక్రమంగా కనపడకవాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు చలి, మరోవైపు మంచుతో

రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

దువ్వూరు, నవంబరు 16, ప్రభాతవార్త:

పంటలు సాగు చేసే సమయంలో రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని అప్పుడే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని స్థానిక శాసనసభ్యుడు రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం దువ్వూరులోని రామకృష్ణమిషన్, కృషి విజ్ఞాన కేంద్రం కడప సాంకేతిక సహాయతో జరిగిన రైతు సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ రైతుల కోసం కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందించడం, పంటల బీమా నగదు ప్రభుత్వమే జమ చేయడం జరుగుతోందన్నారు. గతేడాది మైదుకూరు నియోజకవర్గంలో అధిక మొత్తంలో ఇన్‌పుట్, పంటల బీమా మంజూరైందన్నారు. ఈ సదస్సులో వ్యవసాయశాస్త్రవేత్తలు వీరయ్య, మురళీకృష్ణ,డా.నాగిరెడ్డి, శ్రీవల్లిలు రైతులు సాగు చేసే వరి, మొక్కజొన్న, జొన్న పంటలలో యాజమాన్య పద్ధతులు సాగు చేసే విధానం గురించి వివరించారు. అలాగే సస్యరక్షణ ఎలా చేపట్టాలి, విత్తన సాగులో మెళకువలు తదితర వాటిని రైతులకు వివరించారు. వరిలో ఎక్కువగా నత్రజని వాడుతున్నారని అలా వాడరాదన్నారు. సదస్సులో జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, పెన్నాసిమెంట్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొండాపురం, నవంబరు 16, ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన రేగడిపల్లె పంచాయతీలోని వెంకటాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు మంచి జరిగిందని, అందుకే ధైర్యంగా ప్రజల వద్దకు పోతున్నామని అన్నారు. ఇంకా ఏవైనా సమస్యలుంటే ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. నవరత్నాల్లో భాగంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ఇంకా ఎవరైనా అందని వారుంటే వెంటనే పరిష్కరించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తున్నామన్నారు. అలాగే గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని అప్పటికప్పటికే కొన్నింటిని పరిష్కరించారు. రేగడిపల్లె, తాళ్లప్రొద్దుటూరు గ్రామాల్లో పలువురిని పరామర్శించారు. కొండాపురంలోని తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి తహసీల్దారుతో సమస్యలపై చర్చించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చాలన్నారు. అలాగే లావనూరులో యాదవులకు గంగమ్మ గుడి నిర్మించేందుకు స్థలం కేటాయించాలని తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. తహసీల్దారు శోభన్‌బాబు స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనరు నిరంజన్‌రెడ్డి, మండల నాయకులు పొట్టిపాడు చింతా రాజనరసింహారెడ్డి, పెద్దిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రేగడిపల్లె చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ భర్త శేఖర్, రామిరెడ్డిపల్లె సర్పంచి సుదర్శన్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌పై అట్రాసిటి కేసు దుర్మార్గపు చర్య

రామాపురం.నవంబర్ 16 ప్రభాతవార్త

రమేష్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టడం దుర్మార్గపు చర్య అని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి పోశాల వెంటకరమణ అన్నారు. మండలంలోని చిట్లూరు దళిత వాడలో బుదవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీలు అంటే ఆర్‌ఆర్ కుటుంబానికి ప్రత్యేక అభిమానమన్నారు. నేటికి కూడా వారి ఇంట్లో కుటుంబ సభ్యుల దళితులు ఉన్నారని వారిపై రాజకీయ కక్షలతో ఎస్సీ, ఎస్టీ మోపడం అన్యాయమన్నారు. రాజకీయాలలో రాజకీయంగానే ఎదుర్కోవాలని దళితులను అడ్డుపెట్టుకుని కేసులు మోపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా టీడిపి ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసులు, దర్బార్, వెంకటరమణ నాయుడు, గురవయ్య, రెడ్డిశేఖర్, రవీంద్రబాబు, నాగేంద్రబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుపీసీలను పంచాయతీ ఆదాయ వనరులుగా ఉపయోగించుకోవాలి

రామాపురం.నవంబర్ 16 ప్రభాతవార్త

రామాపురం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యు పిసిలను పంచాయతీలకు ఆదాయ వనరులుగా ఉపయోగించుకోవాలని అన్నమయ్య జిల్లా డిఎల్‌పి ఒ. నారాయణ అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీలోని ఎస్‌డబ్ల్యుపిసిని బుదవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సేకరించిన తడిపొడి చెత్తలను వేరు చేసి ఎస్‌డబ్ల్యు ఉంచాలన్నారు. వ్యర్థపదార్థాలతో పాటు పీసులలో వర్మీకం పోస్టింగ్ ఎరువులు కేంద్రంగా తయారు చేసుకుని తద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఈవోపి ఆర్‌డి ఉషారాణి, గ్రామ కార్యదర్శి నాగమణి, హరితరా యబారులు తదితరులు పాల్గొన్నారు.

సీమకు తీరనిద్రోహం.. ఇది తరతరాల వైనం

పులివెందుల రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త :

రాయలసీమకు అనాదిగా తీరని ద్రోహం జరిగిందని, అది ఇప్పుడు కూడా జరుగుతోందని పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణ మండపంలో బుధవారం అభివృద్ధి వికేంద్రీకరణపై జరిగిన అఖిలపక్ష కమిటి సమావేశంలో వక్తలు ఆరోపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కర్నూల్‌ను రాజధానిగా, కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటును చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు డిమాండ్ చేశారు. 1953 అక్టోబరు 1న రాష్ట్రం ఏర్పడటానికి ముందున్న పరిస్థితులు, 1956 నవంబరు 1న రాష్ట్రం ఏర్పడిన పరిస్థితులను వారు వివరించారు. ఆ తరువాత కోస్తా, రాయలసీమలతో కలిపి 2014 జూన్ 2న ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ తరువాత కూడా సీమ వాసులకు జరిగిన అభివృద్ధి ఏమీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీబాగ్ ఒడంబడిక మేరకు కర్నూల్‌లో రాజధాని, హైకోర్టు ఏర్పాటు జరిగి తీరాలని తీర్మానం చేశారు. వందేళ్లుగా జరిగిన అన్యాయానికి ఇప్పుడు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మూడు రాజధానులపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, దేవాలయాల కమిటి ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, సమన్వయకర్త నాగేశ్వర్‌రెడ్డి, మానవతా సంస్థ ఛైర్మన్ కొండారెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు నారాయణస్వామి, దూదేకుల సంఘం నాయకులు రసూల్, వైద్యులు నాయక్, సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హఫీజ్, లింగాల, వేముల నాయకులు బాబురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

వృషభాచలేశ్వరస్వామికి వెండి ఆభరణాల వితరణ

వేంపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త :

పాపఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం ఎద్దుల కొండ్రాయుడుకి 1.3కిలోల రెండు పాదాలు, రెండు మువ్వల గజ్జలను భక్తులు సమర్పించినట్లు ఈవో శ్రీధర్ బుధవారం తెలిపారు. రాయచోటి పట్టణానికి చెందిన భక్తుడు ముందపాటి వెంకటేశ్వర్లు, సతీమణి త్రివేణి, కుమార్తె లేఖశ్రీ, కుమారుడు నిదిత్‌తో కలిసి వెండి ఆభరణాలను వితరణ చేశారు. ఆలయ ఛైర్మన్ కురాకుల వెంకటేష్, అర్చకుడు హరిప్రవీణ్, పాలకమండలిసభ్యుడు అరవింద్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదని, ఆలయాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. అందుకు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

గానుపెంట గ్రామ పంచాయతీలో గడప గడప కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 16ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలో బుధవారం గానుపెంట గ్రామ పంచాయతీలో గానుగపెంట, కొట్టాలపల్లె, పాతూరులో గడప గడప కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ సుధ, ఎపి స్టేట్ సెక్రటరీ నాగార్జునరెడ్డి పాల్గొని నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ మండల జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, గానుగపెంట పంచాయతీ సర్పంచ్ వీరభద్రయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఎంపిటిసి రమణ, ఎంపిడివో నూర్జహాన్‌అధికారులు, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి పనులు ఎందుకు నిలిపివేశారో?

దళిత నియోజకవర్గమనా? లేక కేంద్రం నుండి నిధులు రాకనా?

పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 16 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అంబేద్కర్‌నగర్ వద్ద ఇటీవల 2నెలలు రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులు అర్థాంతరంగా ఆగిపోయిన విషయాన్ని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ పరిశీలించారు. అభివృద్ధి అంటే వైసిపి అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు గొప్పలుచెప్పుకోవడం తప్ప దళిత నియోజకవర్గమైన రైల్వేకోడూరులో అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. ముఖ్యంగా రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి ద్వారా దాదాపు 20 గ్రామాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హైస్కూల్‌తో పాటు మార్కెట్‌యార్డు తదితర అభివృద్ధి బాటలో ఉండేవని, ఒక్కసారిగా పనులు నిలిపివేయడంతో రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు చుక్కెదురైందని దీనిపై సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో ఇదే ప్రాంతం వద్ద నిరసనను తెలియజేస్తామని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత రైల్వే ఉన్నతాధికారులైన, ప్రజాప్రతినిధులైన అభివృద్ధికి అడ్డుపడుతున్నదెవరో రైల్వేకోడూరు ప్రజలకు తెలియజేస్తే సంతోషమని అన్నారు. లేనిపక్షంలో నియోజకవర్గ ప్రజలకు రైల్వే బ్రిడ్జి కోసం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తప్పక ఉద్యమాలను లేవనెత్తుతామని నరసింహప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, హరి, సామాజిక కార్యకర్త మందపాటి శంకరయ్య, టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పులివెందుల రూరల్, నవంబరు 16, ప్రభాతవార్త :

పులివెందుల వీఆర్వో కృష్ణమోహన్‌పై కత్తితో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో సీఐ రాజును కలిసి బుధవారం వీఆర్వోల సంఘం నాయకులు కోరారు. కోర్టులో కేసు నడుస్తున్న భూమిని ఆన్‌లైన్ చేయలేమని తెలిపినా దాడి చేయడం తగదన్నారు. రాగిపాటి పెద్దమస్తాన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని సీఐకి విన్నవించారు. కడప జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్‌వలి, ఉపాధ్యక్షుడు బాబు ఆనందరావు, వివేకానందరెడ్డి, గంగాధర్‌యాదవ్, నారాయణ, మహమ్మద్ రఫి, నాగ సుబ్బరాయుడు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం వారోత్సవాలను విజవంతం చేయాలి

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 16 ప్రభాతవార్త

ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రైతులు వ్యవసాయ సహకార సంఘాలను జయప్రదం చేయాలని ప్రెసిడెంట్ యర్రం రెడ్డి, మదిరేవులు సింగిల్‌విండో అధ్యక్షుడు పోలురెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుదవారం లక్కిరెడిపల్లె వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మద్దిరేవుల సహకార సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతులు అభివృద్ధికి, ఆత్మీయతకు వారసులన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సహకారంతో 30 కోట్లకు పైగా దీర్ఘకాలిక రుణాలను రైతులుకు అందించామన్నారు. గతంలో ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే బ్యాంక్ రుణం ఇచ్చేదని ప్రస్తుతం ఎకరాకు 2లక్షల రూపాయలు బ్యాంక్ రుణాలు అందిస్తున్నాయన్నారు. రుణాలు పొందిన రైతులు సకాలంలో బ్యాంక్‌లుకు చెల్లించి తిరిగి కొత్త రుణాలను పొందాలన్నారు. కార్యక్రమంలో సీఈవోలు రామక్రిష్ణయ్య, సుబ్బారెడ్డి, వాటర్ సెడ్యూల్ పచ్చిపాల ధర్మారెడ్డి, మాజీఎంపిటిసిలు విజయభాస్కర్ రెడ్డి, రాజేంద్ర, వెంకటేష్, భూషణ, నాగార్జున, రవి, భీముడు పాల్గొన్నారు.

లేపాక్షి ఎంపోరియంని సందర్శించిన ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి

కడప కార్పొరేషన్, నవంబరు 16, ప్రభాతవార్త:

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం కడపలోని లేపాక్షి ఎంపోరియంలను సందర్శించినట్లు ఏపీ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లేపాక్షి ఛైర్‌పర్సన్ బి.విజయలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ హస్తకళాకారులు తయారు చేసిన వస్తువులనే కొనుగోలు చేసి హస్తకళాకారుల జీవనోపాధిని పెంపొందించాలని ప్రజలకు సూచించారు. విద్యాలయాలలో లేపాక్షి నోట్‌బుక్స్ విక్రయాలను కొనసాగిస్తామని తెలిపారు. అన్ని జిల్లాల్లో వైఎస్ఆర్ విలేజ్ క్రాఫ్ట్ బజార్‌ను ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో లేపాక్షి సిబ్బంది, చేనేత నాయకులు కేతినేని శివ, కడప లేపాక్షి మేనేజర్ ఎఫ్ఎం హుసేన్, శివారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పూర్తి చేయాలి

– నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, నవంబరు 16, ప్రభాతవార్త: 1,2

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డీఎస్పీలు,సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ అతి తీవ్రమైన ఏరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేయాలని సూచించారు. అదృశ్యం, అనుమానాస్ప కేసులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా దర్యాప్తు చేయాలని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వికేంద్రీకరణకు మా మద్దతు

ధ్వజారెడ్డి, తోట శివసాయి

రైల్వేకోడూరు, నవంబరు 16 ప్రభాతవార్త

వికేంద్రీకరణకై పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తున్నామని రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు అన్నారు. ఈ సందర్భంగా వికేంద్రీకరణపై ఉద్యోగ, ఉపాధ్యాయ, రాజకీయ నాయకులతో ఎన్‌జిఒ హోం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు వికేంద్రీకరణకే పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నామని ధ్వజారెడ్డి, సాయిలు అన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని, కొంతమంది చౌకబారు ప్రకటనలు చేస్తూ తప్పుడు ప్రచారాలను చేస్తున్నారన్నారు. వికేంద్రీకరణ ద్వారా కర్నూలు, విశాఖ పట్టణం, విజయవాడతో పాటు మరికొన్ని ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు కృష్ణారెడ్డి, ఫణీంద్ర ప్రసాద్, అశోక్, రమేష్, బిసి మానటరింగ్ కమిటి సభ్యులు బత్తల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజల శ్రేయస్సులకోసమే రాజకీయాలు చేస్తాను

–ఐక్యమత్యంతో ఉండండి ఏమి చేయాలో చెబుతాను –అజయ్‌రెడ్డి

టి.సుండుపల్లె.నవంబర్ 16 ప్రభాతవార్త

వైఎస్సార్‌సిపి గెలుపు కోసం మీరెంతో కష్టపడి నాతోపాటు నడిచారు. మంచి జరగలేదని ఎవరూ బాధపడకండి. మనల్ని మంచి చేయనీవడం లేదని వైకాపా నేత యర్రపు రెడ్డి అజయ్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని తొట్టికాడపల్లెతో పాటు పెద్ద మాదిగపల్లెలో రాత్రి 7 గంటల సమయంలో ఆయన పర్యటించారు. పల్లెలోని రామాలయం, మాతమ్మ ఆలయాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీ వెంట నేను ఉంటానని ఆయన ప్రజలకు ధీమానిచ్చారు. పల్లెలో మీ అందరి నిర్ణయాన్ని శిరోధారంగా మార్చుకుని అందరి సహకారంతో ముందుకెళతానన్నారు.

మానవతా పేద విద్యార్థులకు చేయూత

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 16 ప్రభాతవార్త

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పేద విద్యార్థులకు చేయూత అందిస్తోందని కడప జిల్లా మానవతా అధ్యక్షుడు వై.ప్రసాద్‌యాదవ్ పేర్కొన్నారు. బుదవారం స్థానిక మనీషా హై స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ చిన్న మండలమయినా 400 మంది సభ్యులు ఉండి ప్రతి ఒక్కరికి చేయూతనిస్తోందని పేర్కొన్నారు. అనంతరం మనీషా హై స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు నగదు మెమెంటోను అందజేశారు. అనంతరం జాతీయపాత్రికేయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పాత్రికేయులను మానవతా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బాలసుబ్రమణ్యం, వైస్ ఛైర్మన్ చైతన్య, న్యాయవాది బాలాజి, శివయ్య, గోపాల్, రమణ, సుబ్బారెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం, నవంబరు 15 ప్రభాతవార్త :

బ్రహ్మంగారి మఠంలోని మాడ వీధులలో బుధవారం ఏర్పాటు చేసిన శ్రీశ్రీ శ్రీ హరహర సుత అయ్యప్ప స్వామి 7వ మహా పడిపూజ మహిళామూర్తులచే లక్షార్చన కార్యక్రమం మొదలై కుంకుమార్చనతో మరియు గణపతి పూజ, కలశ పూజతో పాటు గణపతి హోమం, అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాల వినియోగం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దాతల సహాయంతో మధ్యాహ్నం బిక్షకు దాతలైన శ్రీయపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సతీమణి వెంకట సుధ, శ్రీయపురెడ్డి శివరామిరెడ్డి, సతీమణి సాలమ్మ, అల్పాహార దాత శ్రీయపురెడ్డి ఈశ్వర్ రెడ్డి, సతీమణి సుమతి, ఆర్కెస్ట్రా దాత రోడ్ వర్క్ ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు, పంచామృతం దాత మేకల రత్నకుమార్ యాదవ్, సతీమణి నారాయణమ్మ, పూలదాత ముడమాల పోలిరెడ్డి, సతీమణి లక్ష్మీదేవి, అరటి మందిరాల దాత గిద్దలూరు శ్రీనివాసాచారి, సతీమణి వసుంధర దేవి, మనుమడు గగన్ దేవాంత్, మహా ప్రసాదం దాత కీ॥శే॥ బోలా వెంకటేశ్వర్లు కుమారుడు బోలా శ్రీనివాసులు, సతీమణి హిమావతి, మహా పడిపూజ సామాగ్రి దాతలు రాయపురెడ్డి రమణారెడ్డి, సతీమణి శారదా వాణి, గంగుల వెంకటరామిరెడ్డి,సతీమణి ఉమాదేవి, సవళింపు సేవా పల్లకి దాత గోవిందాయపల్లె శ్రీరాములు, సతీమణి రమణమ్మ, స్టూడియో దాత ఎస్.వి.కె. స్టూడియో, బి.మఠం వారు, కరపత్రాల దాత సూర్య ట్రావెల్స్ క్రిష్ణాపురం నాగేంద్ర ప్రసాద్, మండల అధ్యక్షులు చిలేకాంపల్లి వీరనారాయణరెడ్డి రూ.10వేలు పడిపూజ కార్యక్రమానికి అందజేశారు. సాయంత్రం శ్రీశ్రీ హరహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజను నరసరావుపేట పల్నాడు జిల్లా కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన బృంధంచే భజన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాద్రి స్వామి, అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి, ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతి శివకుమార స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. రాయలసీమలోని గురుస్వాములకు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అయ్యప్ప స్వామి సేవా కమిటి సభ్యులైన గోవిందాయపల్లి శ్రీరాములు, పురుషోత్తమ్ రెడ్డి, విజయ్, కుళాయి స్వామి, రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, స్థానికులు హాజరై అయ్యప్ప స్వామి పడిపూజను దర్శించుకోవడం జరిగినది.

ప్రాంగణ ఎంపికల్లో కెఎస్ఆర్ఎం విద్యార్థులు

కడప నవంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం సిఎస్సి చదువుతున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారని కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ ఎస్ఎస్ఎస్ మూర్తి తెలిపారు. కళాశాలలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టెక్ మహేంద్ర (హైదరాబాద్) వారు ఈరోజు బుధవారం నాడు నిర్వహిం చిన ఈ ప్రాంగణ ఎంపికలలో తరుణ్ సాయి, ఎస్ఎండి హర్షద్ అలీ, షేక్ సులే మాన్ విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. సెలెక్ట్ అయిన వారు అసోసి యేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా కొనసాగుతారని, ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి మూడు లక్షల ఇరవై ఐదువేల రూపాయల వేతనం ఉంటుందని వచ్చే ఏడాది జూన్ మాసం కంపెనీలో రిపోర్టు చేయాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు. కార్య క్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ రాజా గణపతి, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ విలోకేశ్వరరెడ్డి ప్లేసిమెంట్ ఆఫీసర్ సిద్ధిక్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించిన శ్రీచైతన్య విద్యార్థిని

వేంపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త :

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సమాజంలో పోలీసుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని ఆసిఫా జిల్లాస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ మేర